క్లుప్తంగా

'వారోత్సవాలను విజయవంతం చేయండి'



జనగామ: కార్మికోద్యమ నేత సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు బీటీ రణదీవే వర్ధంతి, రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని ఈనెల 6 నుంచి 14వ తేదీ వరకు జరిగే సామాజిక న్యాయ వారోత్సవాలను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో సీఐటీయూ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బొట్ల శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని సీఐటీయూ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి సుంచు విజేందర్, పట్టణ నాయకులు జోగు ప్రకాష్, కళ్యాణ లింగం, తాండ్ర ఆనందం, గంగరబోయిన మల్లేష్, రాజ్ పాల్గొన్నారు.

బాధిత రైతులను ఆదుకోవాలి



రఘునాథపల్లి: ఈదురు గాలుల వర్షంతో నష్టపోయిన బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రాపోలు రామ్మూర్తి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కావటి యాదగిరి డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని గబ్బెట, కన్నాయపల్లి, భానాజీపేటలో వారు వారి పార్టీల నాయకులతో కలిసి అకాల వర్షంతో దెబ్బతిన్న పంటలను వెర్వేరుగా పరిశీలించారు. పౌల్ట్రీఫామ్ నేలమట్టమై తీవ్రంగా నష్టపోయిన జెట్ట యాకస్వామి నివాసానికి రామ్మూర్తి చేరుకొని పరామర్శించారు. ఓరుగంటి మనోహర్, కేమిడి బిక్షపతి, శేరి సోమిరెడ్డి, పరుశరాములు, సుధాకర్ పాల్గొన్నారు.

గణపతి హోమం



జనగామ: స్థానిక అయ్యప్పస్వామి ఆలయంలో స్వామి వార్షిక పుట్టినరోజు పురస్కరించుకొని పడిపూజ కైంకర్య దాతలు ఉప్పుగళ్ల రవీందర్, రంజనీ దంపతుల ఆధ్వర్యంలో బుధవారం గణపతి హోమం, విశేష సహస్రపుష్పార్చన, పడిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. రాముని శ్రీనివాస్, లక్ష్మీనర్సయ్య, నరసింహారావు పాల్గొన్నారు.

రోడ్డు పనులు చేపట్టాలి

కొడకండ్ల: జాలుబాయిగడ్డ నుంచి నీలిబండ తండ వరకు నిర్మించే రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని రామవరం గ్రామానికి చెందిన గిరగాని శ్రీను, మహేందర్, జంగయ్య, సోమయ్య, కొమురయ్య తదితరులు కోరారు. ఈ రోడ్డు నిర్మాణానికి గత సంవత్సరం జూన్ 9న మంత్రి దయాకర్‌రావు శంకుస్థాపన చేశారని, ఇంతవరకు పనులు ప్రారంభించక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, మంత్రి స్పందించి రోడ్డు పనులు జరిగేలా చూడాలన్నారు.

సబ్‌స్టేషన్ పనితీరు పరిశీలన



జఫర్‌గఢ్: మండల కేంద్రంలో ఉన్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పనితీరును ఏడీఈ జి.సత్యనారాయణ బుధవారం పరిశీలించారు. సబ్‌స్టేషన్‌లోని బ్యాటరీలు, విద్యుత్ సరఫరా చేసే ఫీడర్లను, సెక్షన్ కార్యాలయంలో రీడింగ్ ఆగిపోయిన, కాలిపోయిన మీటర్లను స్వయంగా పరిశీలించారు. అట్టి మీటర్లను స్టోర్‌కి పంపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వీటితో పాటు సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్య ఉన్న విద్యుత్ మీటర్లను తక్షణమే మార్పించాలన్నారు. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదన్నారు. కార్యక్రమం ఏఈ కె.విశ్వసాహితి తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన

రఘునాథపల్లి: మండలంలోని గబ్బెట, కన్నాయపల్లి, కంచనపల్లి, భాంజీపేటలో ఈదురు గాలులతో కురిసిన వర్షంతో దెబ్బతిన్న వరి, మొక్కజొన్న పంటలను మండల వ్యవసాయాధికారులు బుధవారం పరిశీలించారు. మండల వ్యవసాయాధికారి కాకి శ్రీనివాస్‌రెడ్డి, ఏఈఓలు కరుణాకర్, రిషితలతో కలిసి ఈదురు గాలులతో నేలవాలిన మొక్కజొన్న, వరి పంటలను నష్టం అంచనా వేశారు. గబ్బెట సర్పంచ్ జిట్టబోయిన రాజు, బాధిత రైతులు తదితరులు ఉన్నారు.

రఘునాథపల్లి: వెల్దిలో..



బచ్చన్నపేట: నివాళులర్పిస్తున్న నాయకులు



పాలకుర్తిలో..



గొప్ప దార్శనికుడు బాబూ జగ్జీవన్‌రామ్

మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని జిల్లా వ్యాప్తంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని, దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచే గొప్ప దార్శనికుడు అని, అణగారిన వర్గాలకు, దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, పలు సంఘాల బాధ్యులు, పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



స్టేషన్‌ఘన్‌పూర్: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాజయ్య



తరిగొప్పులలో..



నర్మెటలో..



దేవరుప్పులలో.. కాంగ్రెస్ నాయకులు

సంక్షేమ పథకాల లబ్ధిదారులంతా ఏకం కావాలి

లింగాలఘణపురం: బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రతి కుటుంబానికి ఏదో విధంగా సంక్షేమ పథకాలు అందాయని, ఆ పథకాలు పొందిన లబ్ధిదారులంతా ఏకం కావాలని, అదే విధంగా ఎదిగిన నాయకులంతా ఐక్యంగా ఉండాలని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాసు అధ్యక్షతన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రాజయ్య పాల్గొని మాట్లాడారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గమే నాయకుల తయారీ కారాగారమని, ఎంతో మంది కార్యకర్తలు నాయకులుగా ఎదిగారని అన్నారు. రాబోయే రోజుల్లో మరోసారి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి మాట్లాడుతూ కల్లబొల్లి కబుర్లు చెప్పే బీజేపీ, కాంగ్రెస్‌లను ప్రజలు నమ్మొద్దని, కేసీఆర్‌పై నమ్మకంతో ఆదరించాలని కోరారు. కాగా,



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజయ్య

కళాకారులతో కలిసి ఎమ్మెల్యే రాజయ్య స్టెప్పులు వేయడంతో ఒక్కసారిగా ఉత్సాహం నెలకొంది. ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి, జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి, నాయకులు వంచ మనోహర్‌రెడ్డి, చేవెల్లి సంపత్, సర్పంచ్‌లు దూసరి గణపతి, శ్రీపాల్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, ఎంపీటీసీ మంగమ్మ, సిద్దులు, రాజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు ఉపేందర్, శ్రీశైలం, నాయకులు భాగ్యలక్ష్మి, మార్కెట్ డైరెక్టర్లు అంజనేయులు, మధు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

జనగామ: పట్టణంలోని ఇందిరమ్మ మూడో విడత లబ్ధిదారులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 57వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఇళ్ల సాధన కమిటీ సభ్యులు వలబోజు కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలకు పట్టాలు ఇచ్చి ఆరు నెలల్లో డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి ఇస్తామని వాగ్దానం చేసి ఐదేళ్లయినా ఇంతవరకు ఇవ్వలేదన్నారు. సంబంధిత అధికారులు, నాయకులు స్పందించి డబుల్



దీక్ష చేస్తున్న మహిళలు

బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని అన్నారు. గౌసియా, రాజు, మల్లమ్మ, లక్ష్మి, యాదమ్మ, రేణుక, యాదగిరి , వెంకటయ్య, లచ్చమ్మ పాల్గొన్నారు. పాల్గొన్నారు.

విద్యార్థి దశలోనే లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్: విద్యార్థులు చిన్న వయస్సులోనే తమ భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సినీ క్యారెక్టర్ ఆర్టిస్టు, మోటివేషనల్ స్పీకర్ కొండపర్తి ప్రదీప్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని సేయింట్ థామస్ హైస్కూల్‌లో మంగళవారం రాత్రి పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్, ప్రిన్సిపాల్ కేసీ జాన్‌బన్నీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ విద్యార్థి దశలోనే భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకుని లక్ష్యసాధనకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సూచనల మేరకు ప్రణాళికయుతంగా కష్టపడాలన్నారు.



మాట్లాడుతున్న కొండపర్తి ప్రదీప్

కాగా, పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో చేపట్టిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రిన్సిపాల్ కేసీ జాన్‌బన్నీ, వైస్ ప్రిన్సిపాల్, ఇవాన్‌జాన్, ఉపాధ్యాయులు నతానియల్, సురేందర్, శోభన్, రాజు, శైలజ, శ్రీనివాసచారి, కల్పన, అనూష, విద్యార్థులు ఉన్నారు.

బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

స్టేషన్‌ఘన్‌పూర్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను బీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలో దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ లకావత్ చిరంజీవినాయక్ మాట్లాడుతూ.. పదో తరగతి పరీక్ష పేపర్ లీకేజీ వెనుక బీజేపీ హస్తం ఉందని, బంగారు తెలంగాణలో విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. పేపర్ లీకేజీ అంశాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ రాష్ట్ర ప్రభుత్వం సహించదని, ఇప్పటికైనా బీజేపీ నాయకుల తీరు మార్చుకోవాలన్నారు. కార్యక్రమంలో శివునిపల్లి ఎంపీటీసీ గుర్రం రాజు, బీఆర్‌ఎస్‌వీ మండల అధ్యక్షుడు బొంకూరి మహేష్, మారెపల్లి ప్రసాద్, గుండె మల్లేష్, గుండె అనిల్, ఆకారపు అశోక్, గాదె రాజు, మోటం ప్రభాకర్, చిట్టిబాబు పాల్గొన్నారు.

బండి సంజయ్‌ని బర్తరఫ్ చేయాలి

పాలకుర్తి టౌన్: పదో తరగతి పేపర్ లీకేజీల సూత్రదారి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను వెంటనే ఎంపీ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని బీఆర్‌ఎస్‌వీ, బీఆర్‌ఎస్ యూత్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్‌వీ, బీఆర్‌ఎస్ యూత్ నాయకులు పోశాల పవన్, గజ్జి సంతోష్ మాటాడారు. పసుల వెంకటేష్, గర్వందుల మల్లేష్, ప్రశాంత్, శ్రవణ్, విజయ్, కొంరెల్లి పాల్గొన్నారు.



స్టేషన్‌ఘన్‌పూర్: బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్‌వీ నాయకులు

'బండి' అరెస్టును ఖండిస్తూ నిరసనలు

లింగాలఘణపురం: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని బుధవారం జఫర్‌గఢ్ పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్తుండగా అడ్డుకునేందుకు యత్నించిన ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు దశమంత్‌రెడ్డిని స్టేషన్‌ఘన్‌పూర్ రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద పోలీసులు నిలువరించడంతో అక్కడే బైఠాయించారు. దశమంతరెడ్డితోపాటు స్థానిక నాయకులు బొజ్జపల్లి సుభాష్, అంజిరెడ్డి, యుగేందర్, ప్రదీప్, కె.శరత్ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో పోలీసులు బలవంతంగా స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కల్వకుంట్ల రాజ్యం ఏలుతుందని, రాత్రికి రాత్రే పోలీసులు అరెస్టు చేయడమేంటని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లిక్కర్ స్కామ్ పక్కన బెట్టి, పేపర్ లీకేజీని బయటి ప్రపంచానికి తెలిపేందుకు ప్రయత్నించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అరెస్టు చేయడమేంటని ప్రశ్నించారు. పెంబర్తి వద్ద పోలీసు వాహనాలను అడ్డుకున్న వారిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉడుగుల రమేష్, జిల్లా కార్యదర్శులు శివరాజ్ యాదవ్, రమేష్, నాయకులు ఉన్నారు.

లీకేజీని పక్కదోవ పట్టించాలనే అరెస్ట్

తరిగొప్పుల: పరీక్ష పేపర్ల లీకేజీ వ్యవహారాన్ని పక్కదోవ పట్టించాలనే ఉద్దేశంతోనే బీజేపీ ఎంపీ బండి సంజయ్‌ని అరెస్టు చేశారని బీజేపీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ అన్నారు. బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా బుధవారం మండలకేంద్రంలో నిరసన చేపట్టారు. కాగా, నిరసనకారులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఏడెల్లి రాంనర్సింహారెడ్డి, ఎర్రవెల్లి ప్రతాప్, పబ్బోజు రాంబ్రహ్మాచారి, తల కొక్కుల శ్రీనివాస్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



స్టేషన్‌ఘన్‌పూర్ వద్ద బైఠాయించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు దశమంతరెడ్డి తదితరులు

సంజయ్‌ను విడుదల చేయాలి

నర్మెట: చేసిన తప్పులనుంచి ప్రజల దృష్టి మళ్లించడం కోసం ప్రతిపక్షనాయకులపై సీఎం కేసీఆర్ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపి బండి సంజయ్‌ను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు డిమాండ్ చేశారు. అరెస్టును నిరసిస్తూ బుధవారం మండలకేంద్రం చౌరస్తాలో శ్రేణులతో కలిసి నిరసన తెలిపి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల, జిల్లా నాయకులు సొక్కం అనిల్, బైరగోని అంజనేయులు, గంగం ప్రభాకర్‌రెడ్డి, కొర్ర సాయినాథ్, నరేష్, ఆజనేయులు పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం

పాలకుర్తి టౌన్: బండి సంజయ్ అక్రమ అరెస్టును నిరసిస్తూ పాలకుర్తి రాజీవ్‌చౌరస్తాలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.

బండి సంజయ్ అరెస్టు అప్రజాస్వామికం

దేవరుప్పుల: ప్రశ్నపత్రాల పరిరక్షణలో విఫలమైన బీఆర్‌ఎస్ ప్రభుత్వం తప్పును కప్పిపుచ్చుకోవడానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అప్రజాస్వామికంగా అరెస్టు చేయడం తగదని పార్టీ రాష్ట్ర నాయకుడు లేగ రాంమోహన్‌రెడ్డి విమర్శించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని సూర్యాపేట రహదారి చౌరస్తాలో బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ తెలంగాణ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.



నర్మెట: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

రాష్ట్రంలో బీఆర్‌ఎస్‌కు కాలం చెల్లింది

జఫర్‌గఢ్: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ఇక కాలం చెల్లిందని బీజేపీ సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ పులి శ్రావణ్‌కుమార్‌గౌడ్, పార్టీ జిల్లా నాయకుడు ఎండి వలిపాష అన్నారు. మండల కేంద్రంలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ రాజకీయ కుట్రలో భాగంగానే బండి సంజయ్‌ను అరెస్టు చేయడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా అర్ధరాత్రిలో సంజయ్‌ను పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించడం దారుణమన్నారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్

బండి సంజయ్‌ను అరెస్టు చేసిన పోలీసులు తమ వాహనాల్లో పాలకుర్తి నుంచి మండల కేంద్రమైన జఫర్‌గఢ్ గ్రామం మీదుగా హనుమకొండ కోర్టుకు తరలిస్తుండగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ముందస్తుగా మండలానికి చెందిన బీజేపీ నాయకులను అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం వ్యక్తిగత పూచికత్తుపై వారిని విడుదల చేశారు.

ఐకమత్యంగా పోరాడాలి



తరిగొప్పుల: బాధితులను పరామర్శిస్తున్న జీఎంపీఎస్ నాయకులు

తరిగొప్పుల: గొల్లకురుమలు ఐక్యమత్యంగా, పట్టుదలతో శాంతియుతంగా పోరాటం చేయాలని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ పిలుపునిచ్చారు. భూవివాదంలో గొల్లకురుమలపై బీఆర్‌ఎస్ పార్టీ నాయకుల దాడిని తెలుసుకున్న ఆయన సంఘం సభ్యులతో కలిసి బుధవారం సోలిపురంలోని బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములు కబ్జా చేయడంలో స్థానిక ఎమ్మెల్యే సిద్ధహస్తుడని, ఆయన ప్రోద్బలంతోనే జెడ్పీటీసీ భర్త ముద్దసాని వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డి భూవివాదంలో గొల్లకురుమలపై దాడికి పాల్పడ్డారని, లేని యెడల వారిని బీఆర్‌ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తన నిజాయితీని నిరూపించుకోవాలని రవీందర్ డిమాండ్ చేశారు. ఈ విషయంలో వరంగల్ సీపీ చొరవ తీసుకొని న్యాయం చేయాలని కోరారు. మహిళలపై దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు అన్నారు. జీఎంపీఎస్ రాష్ట్ర, జిల్లా బాధ్యులు యాదగిరి, దేవేందర్, రమేష్, బాలరాజు, సర్పంచ్ ఎర్రలక్ష్మిసిద్దులు, కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు కంచె రాములు, బనుక శివరాజ్ యాదవ్, సంపత్, వీరయ్య, అర్జున్, బాలనర్సు పాల్గొన్నారు.

గొల్లకురుమల జోలికి వస్తే సహించేదిలేదు

జనగామ: గొల్లకురుమల జోలికి వస్తే సహించేదిలేదని, వారిపై గుండాలతో కర్రలు, రాళ్లలో దాడి చేయించిన వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కురుమ సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు కంచ రాములు డిమాండ్ చేశారు. సోలిపూర్‌లో భూవివాదంలో ఘర్షణలో గాయపడిన బాధితులను ఆయన బుధవారం పరామర్శించి దాడిని ఖండించారు. సంఘ జిల్లా ప్రచార కార్యదర్శి జాయ మల్లేషం, నాయకులు మోటె శ్రీనివాస్, బోరెల్లి సిద్దులు, కేవైసీఎస్ నాయకులు లక్ష్మి, బీరయ్య, యాదయ్య, కనుకవ్వ, పద్మ పాల్గొన్నారు.

నిరసన

జఫర్‌గఢ్: గొల్లకురుమల భూమిని ఆక్రమించుకోవడంతో పాటు అనచరులతో వారిపై దాడికి పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎక్కల రాజబీరయ్య డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సంఘం నాయకులు, గొల్లకురుమలు కలసి నిరసన తెలిపారు. , సంఘం మండల అధ్యక్షుడు కత్తుల రాజు, జిల్లా నాయకులు బెల్లి అజయ్, మండల కార్యదర్శి గొలుసుల కుమారస్వామి, గజ్జి రాజు, నక్క మల్లేశం పాల్గొన్నారు.



జఫర్‌గఢ్: నిరసన తెలుపుతున్న నాయకులు

చర్య తీసుకోవాలి

చిల్పూరు: గొల్ల కురుమలపై దాడిచేసిన వారిపై చర్య తీసుకోవాలని జీఎంపీఎస్ జిల్లా కమిటీ సభ్యుడు బోల్ల రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలో బుధవారం జీఎంపీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. జంగం సంపత్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘణపురం: సోలిపురంలో కురుమలపై దాడి చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కురమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చేవెల్లి సంపత్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. కేమిడి వీరస్వామి, శ్రీశైలం, మల్లేశం, మధు, యాదగిరి ఉన్నారు.

'వాస్విక్' సేవలు అభినందనీయం



మాట్లాడుతున్న మాజీ మంత్రి మారెప్ప

బచ్చన్నపేట: వాస్విక్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని, ఇప్పటి వరకే అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టిందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రులు మారెప్ప, పుష్పలీలలు అన్నారు. బుధవారం మండలంలోని పడమటికేశ్వాపూర్‌లో ఆశ్రయం ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ శిబిరంలో గుండె, ఊపిరితిత్తులు, రక్తం, మూత్రం, పలు రకాల పరీక్షలను నిర్వహించినారని తెలిపారు. అలాగే కంటి పరీక్షలను చేసి అవసరమున్న వారికి ఉచిత అద్దాలు, మందులను కూడా అందించారని చెప్పారు. ఫౌండేషన్ అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించింద పేర్కొన్నారు. ఇలాగే సేవలను కొనసాగించాలని అన్నారు. ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్‌కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ గిద్దెల రమేష్, ఫౌండేషన్ సభ్యులు మహేందర్‌వర్మ, మహేష్‌తమ్మిడి, ఆముదాల భూపాల్‌రెడ్డి, వైద్యులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం



చిల్పూరు: మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి చిల్పూరు గ్రామానికి చెందిన దారం రాజు–శ్యామల దంపతులు రూ. 75 వేల విరాళాన్ని ఆలయ చైర్మన్ జంగిటి లింగన్నకు బుధవారం అందజేశారు. దారం వెంకన్న, రాజన్‌బాబు, పెద వెంకన్న, సత్యనారాయణ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

కమిటీ ఎన్నిక

తరిగొప్పుల: తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా మండలకేంద్రానికి చెందిన ఎర్రవెల్లి పోషయ్య బుధవారం ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా పిల్లెలి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శులుగా గాదెపాక ఉప్పలయ్య, చింతల సురేష్‌బాబు, కోశాధికారిగా పల్లి బాపురాజు, పాకాల రాజు ,కార్యవర్గ సభ్యులుగా చింతల నర్సింహులు, తాటి వెంకన్న, భూక్య వెంకట్, బానోతు భీమ్‌చంద్, భూక్య బాలు, పులి యాదగిరి, యాటెల్లి ఉప్పలయ్య, పాకాల బాలయ్య, మేర్గోజు రామాచారి, పోగుల వీరయ్య ఎన్నికయ్యారు.

అన్నదానం

బచ్చన్నపేట: ఇటుకాలపల్లిలో హనుమాన్ మాలాధారులకు బుధవారం గ్రామానికి చెందిన మ్యాక చెంద్రం–భవాని దంపతులు అన్నదానం చేశారు. సిద్దయ్య, సాయిలు, వెంకటేష్ ఉన్నారు.

దుస్తుల పంపిణీ

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్–1 ఎంపీటీసీ గన్ను నర్సింహులుగుప్తా తన జన్మదినం సందర్భంగా స్థానిక గ్రామ పంచాయతీ కార్మికులకు బుధవారం దుస్తుల పంపిణీ చేశారు.

నిరుపేదలకు బాసటగా సీఎంఆర్‌ఎఫ్

దేవరుప్పుల: నిరుపేదలకు బాసటగా సీఎం సహాయనిధి దోహదపడుతుందని సర్పంచ్ బెల్లీన మ్మలీనారెడ్డి అన్నారు. బుధవారం కడవెండిలో ఇటీవల అనారోగ్యానికి గురై కార్పొరేట్ ఆస్పత్రిలో చికిత్స పొందిన పంతం అచ్చయ్యకు రూ. 60 వేలు చెక్కు అందజేశారు.

సత్కారం

నర్మెట: తెలంగాణా రాష్ట్ర దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పంతులు ప్రభాకర్ జన్మదిన వేడుకలను మండల దివ్యాంగులు బుధవారం ఘనంగా న్విహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రభాకర్‌ను శాలువాతో సత్కరించారు. రాజు, కాసు కనకయ్య, యాదగిరి, యాకూబ్, ఉపేందర్, అధికార ప్రతినిధి కళ్యాణం రాజు ఉన్నారు.

బియ్యం అందజేత

బచ్చన్నపేట: మండలంలోని గంగాపూర్ గ్రామానికి చెందిన బందారం రామవ్వ ఇటీవల మృతి చెందింది. కాగా, దశదిన ఖర్మకు సామాజిక సేవా కర్త, బీజేపీ రాష్ట్ర నాయకుడు ముక్కెర తిరుపతిరెడ్డి పంపించిన 50 కిలోల బియ్యాన్ని కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఉమ్మెంతల మల్లారెడ్డి బాధిత కుటుంబానికి బుధవారం అందజేశారు.

పోలీసు వాహనం బోల్తా

స్టేషన్‌ఘన్‌పూర్: మండల పరిధి ఛాగల్లు శివారు శివారెడ్డిపల్లి సమీపాన పోలీసు వాహనం బోల్తాపడిన సంఘటన బుధవారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. భూపాలపల్లికి చెందిన పోలీస్ ఎస్కార్ట్ వాహనం చర్లపల్లికి వెళ్లి తిరిగి భూపాలపల్లికి వస్తుండగా జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం ఛాగల్లు, శివారెడ్డిపల్లి గ్రామాల మధ్య జాతీయ రహదారిపై వాహనం టైరు పేలింది. దాంతో అదుపుతప్పిన వాహనం రహదారి పక్కన ఉన్న చెట్లలోకి వెళ్లి బోల్తాపడింది. అనంతరం స్థానికుల సహాయంతో వాహనాన్ని బయటకు తీసి తీసుకెళ్లారు. అయితే ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని ఘన్‌పూర్ పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

చిల్పూరు: వంగాలపల్లి గ్రామ బస్ స్టేజీ సమీపంలో జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందదుతూ మృతి చెందినట్లు ఎస్సై వినయ్‌కుమార్ తెలిపారు. ధర్మసాగర్ మండలం కరుణాపురం గ్రామానికి చెందిన మూడ జములు (55) వంగాలపల్లిలో వ్యవసాయ కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మంగళవారం రాత్రి పనులు ముగించుకొని రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుంచి హనుమకొండకు వెళ్తున్న కారు ఢీకొంది. దీంతో తీవ్రంగా గాయపడిన అతడిని ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ అదే రాత్రి మృతి చెందినట్లు తెలిపారు.

పాడి ఆవు మృతి

తరిగొప్పుల: పశుసంవర్ధక శాఖ అధికారుల నిర్లక్ష్యంతో పాడి ఆవు మృతిచెందింది. ఈ సంఘటన బుధవారం మండలంలోని బొత్తలపర్రెలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మహిళా రైతు ముండావర్ భద్రమ్మకు చెందిన జెర్సీ పాడి ఆవు రెండు రోజులుగా అస్వస్థతకు గురైంది. దీంతో బాధిత మహిళ పశుసంవర్ధకశాఖ సంచార వైద్య సేవలకు (1962) ఫోన్ చేసి సమాచారం అందించింది. కాగా, వారు రోజు వారిగా పరిమితి వరకే వైద్య సేవలు అందిస్తామని తెలిపారన్నారు. దీంతో ప్రైవేట్ వైద్యులతో చికిత్స అందించామని, అయినప్పటికీ రూ.85వేల విలువ చేసే పాడిఆవు మృతి చెందిందని వాపోయారు.

పిడుగుపాటుకు కాడెద్దు మృతి

పాలకుర్తి టౌన్: చెన్నూరు గ్రామంలో మంగళవారం రాత్రి వర్షం కురుస్తున్న సమయంలో పిడుగు పడి రైతు జోగు అశోక్‌కు చెందిన కాడెద్దు మృతి చెందాయి. వ్యవసాయ బావి వద్ద పశువుల కొట్టంలో కట్టేసి ఉండగా ఈ ఘటన జరిగిందని, ఎద్దుల విలువ రూ.1.50 లక్షలు ఉంటుందని బాధితుడు తెలిపాడు.